క్లుప్తంగా

ఎమ్మెల్యేకు సన్మానం



జైవీర్‌రెడ్డిని సన్మానిస్తున్న మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

నాగార్జునసాగర్: నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చీఫ్ విప్, మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని బుధవారం మాచర్లలోని ఆయన నివాసంలో కలిశారు. జైవీర్‌రెడ్డి ఎమ్మెల్యేగా ఎన్నికై మొదటిసారిగా మాచర్లకు వెళ్లిన సందర్భంగా రామకృష్ణారెడ్డి ఆయనను సన్మానించారు. వారి వెంట రాజా ప్రసాద్, వైఎస్సార్ సీపీ రాష్ట్ర యువజన కార్యదర్శి పిన్నెల్లి వెంకటరాంరెడ్డి తదితరులున్నారు.

క్రీడల్లో రాణించాలి



మాట్లాడుతున్న ఆర్డీఓ శ్రీరాములు

దేవరకొండ: విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని దేవరకొండ ఆర్డీఓ శ్రీరాములు అన్నారు. బుధవారం దేవరకొండ పట్టణంలోని కృష్ణవేణి పాఠశాలలో ఏర్పాటు చేసిన స్పోర్ట్స్‌మీట్‌కు ఆయన హాజరై క్రీడాపోటీలను తిలకించారు. కార్యక్రమంలో దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్‌వీటీ, అన్వర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కాలుష్యాన్ని నియంత్రించాలి

మిర్యాలగూడ టౌన్: మాడుగులపల్లి మండలం గండ్రవానిగూడెం నుంచి తోపుచర్ల వరకు 10 నుంచి 15వరకు ఇటుక బట్టీలు ఉన్నాయని, వాటి నుంచి వెలువడుతున్న పొగతో ఇబ్బందులు పడుతున్నామని, కాలుష్యాన్ని నియంత్రించాలని గ్రామానికి చెందిన బొప్పాని నగేష్ కోరారు. ఈమేరకు బుధవారం ఆర్డీఓ కార్యాలయంలో డీఏఓ రాధకు వినతిపత్రం అందజేశారు.

కంపచెట్లను తొలగించాలి

మిర్యాలగూడ టౌన్: మున్సిపాలిటీలోని ఆరవ వార్డు ఇందిరమ్మ కాలనీలో రోడ్లకు ఇరువైపులా ఉన్న కంపచెట్లను తొలగించాలని కోరుతూ బుధవారం మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్‌కు వార్డు ప్రజలు వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా మరో నలుగురు పారిశుద్ధ్య సిబ్బందిని నియమించాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో వెంకటయ్య, అంబటి వెంకటకృష్ణ, సిద్దు, లక్ష్మారెడ్డి, నాగరాజు, నాగు నాయక్ ఉన్నారు.

సాగునీరు అందించాలని వినతి



ఈఈకి వినతిపత్రం అందజేస్తున్న రైతులు

పెద్దవూర: ఎస్ఎల్‌బీసీ డీ- 8, 9 కాలువకు నీరు విడుదల చేయాలని బుధవారం పెద్దవూర మండలం పులిచర్ల, కోమటికుంటతండా, పర్వేదుల గ్రామాలకు చెందిన రైతులు ఏఎమ్మార్పీ ఎక్స్‌క్యూటివ్ ఇంజినీర్‌కు వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందించిన వారిలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు గడ్డంపల్లి వినయ్‌రెడ్డి, రైతులు గార్లపాటి శ్రీనివాస్‌రెడ్డి, బొడ్డుపల్లి ఆంజనేయులు, నాశనబోయిన గణేష్, రామలింగం ఉన్నారు.

నోట్‌బుక్స్ అందజేత

మిర్యాలగూడ టౌన్: మిర్యాలగూడ మున్సిపల్ సాధారణ సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డికి బీజేపీ కౌన్సిలర్ చిలుకూరి రమాదేవి, బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి చిలుకూరి శ్యాంలు బుధవారం నోట్ పుస్తకాలు అందజేశారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన సందర్భంగా తనకు సన్మానాలు కాకుండా నోట్ పుస్తకాలు ఇవ్వాలని కోరడంతో ఈ మేరకు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి నోటు పుస్తకాలు అందించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ తదితరులున్నారు.

క్రీడలతో ఐకమత్యం

గుర్రంపోడు: గ్రామీణ ప్రాంత క్రీడలు యువకుల్లో ఐకమత్యాన్ని పెంపొందిస్తాయని కాంగ్రెస్ జిల్లా నాయకుడు వెల్గపూరి కరుణాకర్‌రావు అన్నారు. బుధవారం గుర్రంపోడు మండలంలోని నడికూడ గ్రామంలో జిల్లా స్థాయి క్రికెట్ పోటీల ముగింపు కార్యక్రమంలో విజేతలకు బహుమతులు అందజేశారు. మొదటి విజేతగా నిలిచిన గుర్రంపోడు గ్రామ జట్టుకు రూ.15016, షీల్డు అందజేశారు. రెండు, మూడు బహుమతులను నడికూడ గ్రామ జట్లకు అందించారు. కార్యక్రమంలో క్రీడాకారులు వెలుగు సత్యనారాయణ, కెప్టెన్ మౌలాలీ, వైస్ కెప్టెన్ ముడుసు ప్రశాంత్, చలమల్ల రాజు, రేపాక దయ, షేక్ సద్దాం, సంతోష్‌చారి, ముడుసు స్వామి పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

త్రిపురారం: మండలంలోని కంపాసాగర్ గ్రామానికి చెందిన బాదనబోయిన రోశమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. గ్రామానికి చెందిన కొండా భాస్కర్ బుధవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, రూ.5 వేల నగదు, 50 కేజీల బియ్యం అందజేశారు.

ఆడపిల్లలే ఇంటికి వెలుగు



పెద్దఅడిశర్లపల్లి: ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

మిర్యాలగూడ టౌన్: ఆడపిల్లలే ఇంటికి వెలుగు అని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయకుమారి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రేవతి అన్నారు. మిర్యాలగూడ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికల దినోత్సవం నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు బాలికల దినోత్సవంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

యాద్గార్‌పల్లి, వెంకటాద్రిపాలెం గ్రామాల్లో..

మిర్యాలగూడ మండలంలోని యాద్గార్‌పల్లి గ్రామంలో జెడ్పీ ఉన్నత పాఠశాల, వెంకటాద్రిపాలెం గ్రామంలో యూపీఎస్ పాఠశాలలో ఐసీడీఎస్ అధ్వర్యంలో అంతర్జాతీయ బాలికల దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు సుశీల, జ్యోతి, ఉపాధ్యాయులు శైలజ, ఇందిరా, గీత, హరిణి, జ్యోతి, నాగమణి, స్వర్ణలత, పద్మ, శైలజ, నవ్య, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

బకల్‌వాడీ పాఠశాలలో..

మిర్యాలగూడ: పట్టణంలోని బకల్‌వాడీ ఉన్నత పాఠశాలలో బుధవారం జాతీయ బాలిక దినోత్సవం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఆడపిల్లలపై వివక్ష, చిన్నచూపు చూడకుండా సమానంగా గౌరవించాలన్నారు. కార్యక్రమంలో పుష్పలత, పద్మ, పద్మావతి, ఝాన్సీ, సరోజ, అనిత, సైదమ్మ, అపమాంబ, రమణమ్మ, పుష్పలత, శశికళ పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో ముందుండాలి

హాలియా: ఆడపిల్లలు అన్ని రంగాల్లో ముందుండాలని సూపర్‌వైజర్ రమాదేవి అన్నారు. అనుముల ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో బుధవారం అనుముల మండలంలోని కొత్తపల్లి గ్రామంలో జాతీయ బాలికల దినోత్సవం నిర్వహించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు తదితరులున్నారు.

బాలికలను బాలురతో సమానంగా చూడాలి

పెద్దవూర: బాలికలను బాలురతో సమానంగా చూడాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ బాషిపాక కమలాబాయి అన్నారు. బుధవారం పెద్దవూర మండలంలోని పోతునూరు ప్రాథమికోన్నత పాఠశాలలో జాతీయ బాలికల దినోత్సవంలో ఆమె మాట్లాడారు. చదువుకు పేదరికం అడ్డుకాదని, చదువులో రాణించాలన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సక్రు నాయక్, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

హక్కులపై అవగాహన ఉండాలి

అడవిదేవులపల్లి: బాలికల హక్కులపై అవగాహన ఉండాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగమణి అన్నారు. బుధవారం అడవిదేవులపల్లి మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన భేటీ బచావో- భేటీ పడావో కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. అనంతరం విద్యార్థినులకు క్విజ్ పోటీలు నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు అబ్బాస్‌అలీ, పీఈటీ, అంగన్‌వాడీ టీచర్లు నారాయణమ్మ, శోభ, రమాదేవి, మణెమ్మ, రేణుక, కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ బాలికల దినోత్సవం

డిండి: మండలంలో అంగన్‌వాడీల ఆధ్వర్యంలో బుధవారం జాతీయ బాలికల దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రేణుకారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. బాలికలకు విద్య ప్రాముఖ్యత, స్వేచ్ఛ, సమానత్వం, హక్కులు, పోషణపై అవగాహన కల్పించారు.

బాల్యవివాహాలు చట్టరీత్యా నేరం

తిరుమలగిరి(నాగార్జునసాగర్): బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగమణి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కేజీబీవీలో నిర్వహించిన భేటీ బచావో.. భేటీ పడావో కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. బాలికలు చదువుతో పాటు ఆటల్లో రాణించాలన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ విజయలక్ష్మి, యాదమ్మ, పాఠశాల ఎస్‌ఓ కవిత, ఉపాధ్యాయులు మీనా, పుష్పలత, విమల, బాలారాణి, హిమబిందు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ఆడపిల్లలను సంరక్షించుకోవాలి

పెద్దఅడిశర్లపల్లి: ఆడపిల్లలను సంరక్షించుకోవడం ప్రతిఒక్కరి బాధ్యత అని పీఏపల్లి సెక్టార్ సూపర్‌వైజర్ రజిత అన్నారు. బుధవారం పెద్దఅడిశర్లపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకొని భేటీ బచావో-భేటి పడావో కార్యక్రమం నిర్వహించారు. ఎస్‌ఓ సరళ, రజిత, సరిత, సుధామణి, పాండరమ్మ పాల్గొన్నారు.



మిర్యాలగూడ బాలికల ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ బాలికల దినోత్సవం



హాలియా: కొత్తపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న ఐసీడీఎస్ అధికారులు, అంగన్‌వాడీ టీచర్లు



మిర్యాలగూడ: మాట్లాడుతున్న ప్రధానోపాధ్యాయుడు కరుణాకర్‌రెడ్డి



అడవిదేవులపల్లి: బాలికలకు అవగాహన కల్పిస్తున్న సూపర్‌వైజర్ నాగమణి



డిండి: కేజీబీవీలో మాట్లాడుతున్న అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రేణుకారెడ్డి

సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

● ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ: పట్టణంలో ప్రధానంగా నెలకొన్న సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్‌పాటిల్ అన్నారు. బుధవారం మిర్యాలగూడ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కౌన్సిలర్లు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ప్రధానంగా డంపింగ్ సమస్య తీవ్రంగా ఉందని, పరిష్కరించాలని కౌన్సిలర్ ముదిరెడ్డి నర్సిరెడ్డి తెలిపారు. పట్టణంలో దోమల బెడద తీవ్రంగా ఉందని, ప్రతిరోజు వీధుల్లో ఫాగింగ్ చేయించాలన్నారు. తాగునీటి సమస్య, లో ఓల్టేజీ సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. పారిశుద్ధ్యం మెరుగుపరచాలన్నారు. రాబోయే వేసవిని దృష్టిలో ఉంచుకుని తాగునీటి ఎద్దడి లేకుండా నీటిని సరఫరా చేయాలన్నారు. అభివృద్ధి పనుల మంజూరు విషయంలో వివక్ష లేకుండా అన్ని వార్డులకు సమానంగా నిధులు కేటాయించాలని తెలిపారు. అనంతరం కౌన్సిలర్లు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని సన్మానించారు. మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఆర్డీఓ చెన్నయ్య, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్ రావు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

గ్రామాల సమగ్రాభివృద్ధే ధ్యేయం

● ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి



చింతగూడెంలో గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి

హాలియా: నియోజకవర్గంలోని గ్రామాల సమగ్రాభివృద్ధే తన ధ్యేయమని ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. అనుముల మండలంలోని చింతగూడెం గ్రామంలో ఎన్ఆర్‌ఈజీఎస్ నిధులు రూ.20లక్షలతో చేపట్టిన గ్రామ పంచాయతీ నూతన భవనాన్ని బుధవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో డ్రైనేజీ, రోడ్లు, మంచినీరు తదితర సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామన్నారు. మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. చింతగూడెం గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి వచ్చిన ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డిని ఈ సందర్భంగా పలువురు నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కుందూరు వెంకట్‌రెడ్డి, వైస్ ఎంపీపీ మాలే అరుణ, సర్పంచ్ కూరాకుల లింగమ్మ, ఎంపీటీసీ యల్లమ్మ, పంచాయతీ రాజ్ డీఈ ఆంజనేయులు, ఏఈ సాయిప్రసాద్, బత్తుల వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

క్వార్టర్ల క్రమబద్ధీకరణను కొనసాగించాలి

నాగార్జునసాగర్: నందికొండ మున్సిపాలిటీలోని క్వార్టర్ల క్రమబద్ధీకరణను కొనసాగించాలని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి కోరారు. ఈమేరకు బుధవారం కలెక్టర్ హరిచందనను కలిశారు. 58, 59 జీఓల ప్రకారం రెండవ దఫాలో దరఖాస్తు చేసుకున్న వారి ఇళ్ల విచారణ పూర్తి చేశారని, వారికి డిమాండ్ నోటీసులు అందజేస్తే వెంటనే ఖరీదు చెల్లించేందుకు నివాసితులు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. వీరి వెంట జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, రాజాప్రసాద్ ఉన్నారు.

పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



మందులు అందజేస్తున్న పశువైద్యాధికారి

త్రిపురారం: గ్రామాల్లో నిర్వహించే ఉచిత పశువైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల పశువైద్యాధికారి డాక్టర్ శశికళారెడ్డి అన్నారు. బుధవారం త్రిపురారం మండలంలోని చెన్నాయిపాలెంలో పశుగ్రామాభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో పశుగర్భకోశ పరీక్ష చికిత్స శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 51 గేదెలకు సమస్యలు గుర్తించారు. 18 దూడలకు నట్టల నివారణ మందులు వేసినట్లు పేర్కొన్నారు. అనంతరం డీఎల్‌డీఏ, ఈఓ పాశం శ్రీనివాస్ రెడ్డి గోపాల మిత్ర కేంద్రాన్ని సందర్శించారు. కార్యక్రమంలో సర్పంచ్ నామ రాజు, కొనకంచి శ్రీనివాస రావు, గోపాల మిత్రలు తదితరులు పాల్గొన్నారు.

ఉర్సుకు కూడా మహిళలకు ఉచిత ప్రయాణం

మిర్యాలగూడ టౌన్: పాలకీడు మండలం జాన్‌పహాడ్ ఉర్సుకు కూడా మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించనున్నట్లు మిర్యాలగూడ ఆర్టీసీ డిపో మేనేజర్ బొల్లెద్దు పాల్ అన్నారు. బుధవారం స్థానికంగా ఆయన మాట్లాడారు. జాన్‌పహాడ్ ఉర్సుకు మిర్యాలగూడ డిపో నుంచి దామరచర్ల మీదుగా ఈ నెల 25 నుంచి 27వ తేదీ వరకు నిర్వహించే ఉర్సుకు ప్రత్యేకంగా 20 ఆర్టీసీ బస్సులు నడిపిస్తున్నామని తెలిపారు. ప్రయాణికుల రద్దీని బట్టి అదనపు బస్సులు నడిపించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

నేడు డయల్ యువర్ డీఎం

మిర్యాలగూడ ఆర్టీసీ డిపో పరిధిలో ప్రయాణికుల నుంచి సలహాలు, సూచనలు తీసుకునేందుకు గురువారం డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహించనున్నట్లు డిపో మేనేజర్ బొల్లెద్దు పాల్ తెలిపారు. ఉదయం 11గంటల నుంచి 12గంటల వరకు కార్యక్రమం ఉంటుందని, మీ ప్రాంతంలోని సమస్యలతో పాటు సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరారు.

తహసీల్దార్ కార్యాలయం ఎదుట విద్యార్థుల ధర్నా



ధర్నా చేస్తున్న విద్యార్థులు

పెద్దవూర: ఉపాధ్యాయులు పాఠశాలకు రావడం లేదని పెద్దవూర మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల విద్యార్థులు బుధవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్రాంతి సెలవుల అనంతరం ఉపాధ్యాయులందరూ పాఠశాలకు రావడం లేదని, ఉపాధ్యాయులు నిత్యం పాఠశాలకు వచ్చి తమకు పాఠ్యాంశాలు బోధించేలా చూడాలని కోరారు. స్పందించిన తహసీల్దార్ సరోజ పాఠశాల ప్రధానోపాధ్యాయుడిని పిలిపించి వివరణ అడిగగా.. వేతనం తక్కువగా వస్తుందని 10 మంది అకాడమిక్ ఇన్‌స్ట్రక్టర్ ఉపాధ్యాయులు ఈ నెల 22 నుంచి విధులకు రావడం లేదని తెలిపారు. ఈ విషయమై ఉన్నతాధికారులకు సైతం సమాచారం అందించామని పేర్కొన్నారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియజేసి, ఉపాధ్యాయులు వచ్చేలా చూస్తామని విద్యార్థులకు చెప్పడంతో వారు ధర్నాను విరమించారు.

చంద్రన్న ఆశయాలను సాధిద్దాం



చంద్రన్న విగ్రహానికి పూలమాల వేస్తున్న మాజీ ఎమ్మెల్యే, తదితరులు

దేవరకొండ: దేవరకొండ మాజీ సర్పంచ్, కార్మిక నాయకుడు హన్మంతు చంద్రన్న ఆశయ సాధనకు కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. బుధవారం దేవరకొండ పట్టణంలో ఆయన వర్ధంతిని చంద్రన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రన్న విగ్రహానికి నివాళులర్పించారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన ఎంతగానో కృషి చేశారని మాజీ ఎమ్మెల్యే తెలిపారు. చంద్రన్న జ్ఞాపకార్థం ఆయన కుమారులు ఫౌండేషన్ ఏర్పాటు చేసి చేపడుతున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో వడ్త్య రమేష్‌నాయక్, హన్మంతు వెంకటేష్‌గౌడ్, జెడ్పీటీసీ మారుపాకుల అరుణసురేష్‌గౌడ్, ఎన్‌వీటీ, రాఘవాచారి, పున్న వెంకటేశ్వర్లు, ముత్యాల సర్వయ్య, శ్రీనివాస్‌గౌడ్, రాఘవేందర్, సాయి, బురాన్, హరిదాస్, బుచ్చయ్య, రాములు, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ముట్టడి విజయవంతం చేయాలి

మిర్యాలగూడ టౌన్: బీసీ జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 5, 6వ తేదీల్లో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన పార్లమెంట్ ముట్టడిని విజజయవంతం చేయాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ కోరారు. బుధవారం మిర్యాలగూడ సంఘం కార్యాలయంలో నిర్వహించిన సన్నాహక కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో శ్రీనివాస్, మురళి యాదవ్, రాయంచు నర్సింహ, అనిల్, నరేష్, గంగాధర్ పాల్గొన్నారు.

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

గుర్రంపోడు: గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని, వాటిని వినియోగించుకోవాలని బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండురంగారెడ్డి అన్నారు. బుధవారం గుర్రంపోడు మండలంలోని పోచంపల్లి గ్రామంలో శ్రీజ్ఞాన సరస్వతి గ్రంథాలయ మూడవ వార్షికోత్సవంలో ఆయన పాల్గొని గ్రంథాలయాల ఆవశ్యకతను వివరించారు. క్రీడల్లో విజేతలకు బహుమతులు, పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. అండర్ 19 క్రికెట్‌లో ప్రతిభ చూపిన క్రీడాకారిణి స్రవంతికి స్కాలర్‌షిప్ అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ గుత్తా తిరుమల్‌రెడ్డి, భవిత విద్యాసంస్థల చైర్మన్ తుమ్మలూరి వెంకట్‌రెడ్డి, వైస్ ఎంపీపీ దిలీప్‌రెడ్డి పాల్గొన్నారు.

28న యూటీఎఫ్ జిల్లా కమిటీ సమావేశం



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

మిర్యాలగూడ అర్బన్: శాలిగౌరారంలో ఈ నెల 28న నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) జిల్లా విస్తృత కమిటీ సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్, జిల్లా ఉపాధ్యక్షుడు బక్క శ్రీనివాసచారి కోరారు. సమావేశ పోస్టర్‌ను బుధవారం మిర్యాలగూడ మండలంలోని యాద్గార్‌పల్లి ఉన్నత పాఠశాలలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి అడావత్ చినవెంకన్న, మండల అధ్యక్ష, కార్యదర్శులు పాల్వాయి శ్రీనివాస్, మలిగిరెడ్డి ప్రతాపరెడ్డి, నాయకులు బాలు, పి.వెంకటయ్య, శ్రీశైలం, ప్రశాంతి, హరిణి పాల్గొన్నారు.

సమావేశాన్ని జయప్రదం చేయాలి

హాలియా: శాలిగౌరారంలోని సీఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో ఈనెల 28న జరగనున్న టీఎస్ యూటీఎఫ్ జిల్లా కమిటీ విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ల వెంకటేశం కోరారు. బుధవారం హాలియా జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్థానిక యూటీఎఫ్ సంఘం నాయకులతో కలిసి సమావేశ కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శులు రాచమల్ల రమాదేవి, వడ్త్యా రాజు, అనుముల మండల అధ్యక్ష, కార్యదర్శులు మన్నెం వెంకటేశ్వర్లు, చింతపల్లి రవీందర్, హెచ్‌ఎం గుండా కృష్ణమూర్తి, సీనియర్ నాయకులు కొడుమూరి వెంకట్రాంరెడ్డి, బాణాల వెంకటేశ్వరరావు, మద్దెల ప్రసాద్, వీరాసింగ్, ప్రశాంత్‌కుమార్, రామకృష్ణారెడ్డి, చంద్రయ్య, అంజయ్య, షర్ఫోద్దీన్, రాజా, నాగేశ్వర్, అస్మా, పద్మావతి, గిరిజ, శంకుతల, కల్పలత తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ల ఆవిష్కరణ

పెద్దఅడిశర్లపల్లి: శాలిగౌరారంలో 28న నిర్వహించే టీఎస్‌యూటీఎఫ్ జిల్లా విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి కోరారు. బుధవారం పెద్దఅడిశర్లపల్లి మండల కేంద్రంలో సమావేశ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంఈఓ తరిరాము, జిల్లా కార్యదర్శి వై.శ్రీనివాస్, మండల అధ్యక్ష, కార్యదర్శులు వెంకటయ్య, జీవన్‌కుమార్, జైపాల్, పోతెం వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

ఈకేవైసీ చేయించాలి

వేములపల్లి(మాడ్గులపల్లి): రేషన్ లబ్ధిదారులతో ఈకేవైసీ చేయించాలని తహసీల్దార్ జమీరొద్దీన్ అన్నారు. బుధవారం మాడ్గులపల్లి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో రేషన్ డీలర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడా రు.

సమయపాలన పాటించాలి

త్రిపురారం: రేషన్ డీలర్లు సమయపాలన పాటించాలని తహసీల్దార్ ప్రమీల అన్నారు. బుధవారం త్రిపురారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో రేషన్ డీలర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నూతన పంచాయతీల్లో రేషన్ దుకాణాల ఏర్పాటుపై ప్రభుత్వానికి నివేదిక పంపామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ సైదులు, ఆర్‌ఐలు, సైదులు, ఝాన్సీ, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దు



మాట్లాడుతున్న ఎంవీఐ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి

మిర్యాలగూడ టౌన్: ట్రాఫిక్ రూల్స్ పాటించాలని మిర్యాలగూడ మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ శీలం ప్రవీణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం మిర్యాలగూడ ఆర్టీసీ బస్టాండ్‌లో ఎంవీఐ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల్లో ఆయన మాట్లాడారు. 18 ఏళ్లలోపు వారికి వాహనాలు ఇస్తే తల్లిదండ్రులకు శిక్షార్హులు అవుతారన్నారు. ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించొద్దని సూచించారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ బొల్లెద్దు పాల్ తదితరులున్నారు.

ప్రమాద రహిత డిపోగా తీర్చిదిద్దాలి

మిర్యాలగూడ ఆర్టీసీ డిపోను ప్రమాద రహిత డిపోగా తీర్చిదిద్దాలని ఎంవీఐ శీలం ప్రవీణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆర్టీసీ డిపోలో డ్రైవర్ల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ డ్రైవర్‌గా గుర్తింపు పొందిన గుండు వెంకన్నను అభినందించారు. కార్యక్రమంలో డీఎం బొల్లెద్దు పాల్, అసిస్టెంట్ డిపో మేనేజర్ సంధ్యారాణి, ఎంఎఫ్ యాదగిరి తదితరులున్నారు.

సంక్షిప్త సమాచారం

→ పీఆర్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

మిర్యాలగూడ: పీఆర్‌టీయూటీఎస్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను బుధవారం మిర్యాలగూడ పట్టణంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆర్‌సీ.రెడ్డి, భాస్కర్‌గౌడ్, ధర్మానాయక్, భిక్షపతి, సునీల్, వెంకటేశ్వర్లు, వెంకటయ్య, కురువానాయక్, సీతారాంనాయక్ ఉన్నారు.

→ దుప్పట్లు పంపిణీ

మిర్యాలగూడ టౌన్: పట్టణంలోని సీతారాంపురంలో గల బీసీ హాస్టల్‌లో విద్యార్థులకు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో శ్రీనివాస్, భాగ్యలక్ష్మి సహకారంతో బుధవారం దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు సుబ్రహ్మణ్యం, రేపాల అంతయ్య, క్లబ్ సభ్యులు తదితరులున్నారు.

→ కేంద్ర పథకాలపై అవగాహన

పెద్దవూర: మండలంలోని చలకుర్తి గ్రామంలో వికసిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా నాగార్జునసాగర్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో బుధవారం కేంద్ర పథకాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ పథకాల కరపత్రాలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్‌బీఐ మేనేజర్ అశోక్‌కుమార్, సర్పంచ్ తుమ్మలపల్లి లలితవెంకట్‌రెడ్డి, ఉప సర్పంచ్ శంకర్, పంచాయతీ కార్యదర్శి దస్రునాయక్ పాల్గొన్నారు.

→ టీఎస్ యూటీఎఫ్ మండల కమిటీ ఎన్నిక

డిండి: మండల కేంద్రంలోని ప్రభుత్వ జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో టీఎస్ యూటీఎఫ్ మండల నూతన కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గండమల్ల రామారావు, ఉపాధ్యక్షులుగా కాంపల్లి జయరాజు, ఎం.సుజాత, ప్రధాన కార్యదర్శిగా నారోజు పవన్, కోశాధికారిగా వి.శ్రీనయ్య, మహిళా కన్వీనర్‌గా ఉషారాణి, ఎఫ్‌డబ్ల్యూఎఫ్ కన్వీనర్‌గా యాదయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమానికి జిల్లా కన్వీనర్ నర్సింహ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

→ మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడిగా సైదులు

గుర్రంపోడు: మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడిగా గుర్రంపోడు మండల కేంద్రానికి చెందిన మేడి సైదులు నియామకమయ్యారు. ఈమేరకు బుధవారం రాష్ట్ర అధ్యక్షుడు వడ్ల హన్మంతు సైదులుకు నియామకపత్రం అందజేశారు.

→ కర్పూరి ఠాకూర్‌కు భారత రత్న ప్రకటించడం హర్షణీయం

మిర్యాలగూడ టౌన్: సామాజిక న్యాయం కోసం అలుపెరుగని పోరాటం చేసి కోట్లాది మంది బడుగు, బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు బిహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరి ఠాకూర్‌కు భారతరత్న ప్రకటించడం హర్షణీయమని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ అన్నారు. బుధవారం మిర్యాలగూడలో ఆయన మాట్లాడారు.

→ భవన నిర్మాణ పనుల పరిశీలన

మిర్యాలగూడ అర్బన్: స్థానికంగా చేపట్టిన రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్స్ సంఘం భవన నిర్మాణాన్ని ఆ సంఘం రాష్ట్ర నాయకుడు చొప్పరి శంకర్‌ముదిరాజ్, సత్యనారాయణ బుధవారం సంఘం నాయకులతో కలిసి పరిశీలించారు. వారి వెంట శ్రీనివాసబాబు, మల్సూర్, జకరయ్య, రవీందర్, కోటాచారి, జానిమియా తదితరులున్నారు.

→ రాములు మృతి తీరని లోటు

చింతపల్లి: సీపీఐ సీనియర్ నాయకుడు కుర్మేటి పెద్ద రాములు మృతి పార్టీకి తీరని లోటని మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు అన్నారు. బుధవారం రాములు మృతదేహానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట మండల కార్యదర్శి పోలె వెంకటయ్య, గ్రామ శాఖ కార్యదర్శి కుర్మేటి రాములు, శంకర్, కృష్ణయ్య, వెంకటయ్య తదితరులున్నారు.